సూర్య
www.suryaa.com
# ప్రజ్ఞ
suryaapragnamagazine@gmail.com



పద్మవ్యూహంలో .. నిరుద్యోగ యువత..!

బుధవారం 5 మార్చి 2025 | పేజీలు 8



# ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ 2025-26

**INTER MODEL PAPERS ★ COMMERCE ★ ECONOMICS**



కరెంట్ అఫైర్స్

ప్రజ్ఞ సంచిక కోసం

క్యూఆర్ కోడ్

స్కాన్ చేయండి



ఉద్యోగ సమాచారం




# పద్మవ్యూహంలో..నిరుద్యోగ యువత..!

**మేము అధికారంలోకి వస్తే ఖాళీలన్నీ భర్తీ చేస్తాం... నిరుద్యోగాన్ని నివారిస్తాం.. అంటూ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చేస్తాయి. అనంతరం నిజంగానే ఉద్యోగాలు నింపేస్తారని నిరుద్యోగులు ఎదురు చూస్తుంటారు. నెలలు గడుస్తాయి. సంవత్సరాలు కూడా గడుస్తాయి. కోర్టు కేసులు, అలసత్వం కలసి నోటిఫికేషన్‌లను మరింత ఆలస్యం చేస్తాయి. ఈలోపు నిరుద్యోగుల వయో పరిమితి దాటి పోతుంటుంది. ఒక పక్క సమాజం, మరోపక్క ప్రభుత్వాలు నిరుద్యోగులతో బంతాట ఆడుతాయి. యుపిఎస్సీ, రైల్వే, బ్యాంకింగ్ లాంటి సెంట్రల్ స్థాయి పరీక్షలకి తప్ప రాష్ట్రంలో జరిగే రాష్ట్రస్థాయి పరీక్షలకు, ఖాళీల భర్తీకి సవాలక్ష కొర్రీలుంటాయి.**

నిజానికి రాష్ట్ర ప్రభుత్వానికి సంక్షేమ పథకాల దెబ్బ భరింపరానిదిగా ఉంటుంది. కోట్లకి కోట్లు సంక్షేమ పథకాలకి సమర్పించాల్సి ఉంటుంది. అప్పులు తెచ్చి అయినా సరే. లేకపోతే ప్రభుత్వాలు గెలిచే పరిస్థితి లేదు. ఎన్నికలలో గెలవడానికి సంక్షేమపథకాల ప్రకటనలు మరియు హామీలు ఇవ్వక తప్పని పరిస్థితి. గత ప్రభుత్వ హామీల కన్నా ఈసారి అధికారంలోకి రావాలనుకున్న ప్రభుత్వం మరిన్ని అలివి కాని హామీలను ఎడాపెడా ఇవ్వక తప్పని పరిస్థితి. ఒకసారి ప్రజలు ఫ్రీబీస్‌కి అలవాటు పడితే, అలవాటు చేస్తే ఒక దశ దాటిన తరువాత వీటిని వారు తమ హక్కుగా భావిస్తారు. బిలో పావర్టీలైన్ ప్రజలను ప్రభుత్వాలు తప్పనిసరిగా ఆదుకోవాలి. కానీ, కులాల పేరిట, వర్గాల పేరిట రకరకాల ఆకర్షణీయ పథకాలు ప్రకటిస్తే, ఆ మేరకు ఉద్యోగాలు పొందవలసిన యువత నష్టపోతారు. కారణం బడ్జెట్ అంతా సంక్షేమానికే సరిపోతే ఉద్యోగాల భర్తీ, నెల నెలా జీతాలు కష్టం కదా! అలాగని విలువయిన మానవ వనరులు మన యువత. వీరిని నిర్వీర్యం చేద్దామా? ఇపుడు ఎవరినోట విన్నా 'యంగ్ భారత్'. మరి యువతను సక్రమముగా వాడుకుంటున్నామా..? లేదా..? అనేది ప్రభుత్వాలు ఆలోచించాల్సి ఉంది.

అటు సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీ సక్కగా లేదు. భయంకరమైన పోటీ. ఆ పోటీలో నెగ్గాలంటే కనీసం నాలుగు రౌండ్లలో పరీక్షలు నెగ్గాలి. తీరా పరీక్షలలో గెలిచి జాబ్‌కి వెళితే ఇస్తున్నది 20 నుండి 25 వేలు మాత్రమే. మళ్ళీ ఇక్కడ టార్గెట్‌లు రీచ్ కావాలి. లేకపోతే ఉద్యోగం కోల్పోయి బెంచ్‌పై నిలబడవలసిందే. మనం అప్పుడప్పుడు పేపర్ చూస్తుంటాము. ఫలానా అమ్మాయికి సాఫ్ట్‌వేర్‌లో పర్ ఏనమ్ ఇన్ని లక్షలట, కోట్లట. అబ్బ! అని కొద్దిపాటి అసూయ పడతాము.



మెరిసేదంతా బంగారమూ కాదు, కురిసేదంతా వర్షమూ కాదు అన్నట్లు ఎక్కడోకచోట ఎవరో ఒకరు ఇలా.. తప్పించి కంపెనీలు, ఉద్యోగాల వర్షం అనేది లేదు. నిజానికి టెక్కీలను పీడించి, తక్కువ జీతాలకే పనిచేయించుకుంటూ సాఫ్ట్‌వేర్ కంపెనీలు బాగు పడుతున్నాయి తప్ప ఉద్యోగులకు మాత్రం ఇచ్చేది తక్కువే. ప్రతిభ ఉంటే ఎందుకివ్వం? అని కంపెనీలు అనవచ్చు. మరి జీతాలు బాగానే ఇస్తే టెక్కీలు తరచుగా కంపెనీలు ఎందుకు మారతారు చెప్పండి?

ఇక వ్యవసాయం. చేసుకొనో, కౌలుకి తీసుకొనో చేద్దామంటే, గిట్టుబాటు ధరలుండవు. విపరీతమయిన కూలిరేట్లు.. ఇంతకన్నా సంప్రదాయంగా వస్తున్నవారు తప్ప, కొద్దిగా చదువుకున్నవారు అనగా పదో తరగతి వరకు చదివినవారు కూడా బురదలో పనిచేయడానికి ఇష్టపడడం లేదు. సమీప పట్నానికి వెళ్ళి సెక్యూరిటీగా ఉండటానికయినా ఇష్టపడుతున్నారు కానీ వ్యవసాయం చేయటానికి ఇష్టపడడం లేదు. దీనికి తోడు పంట అంతా పండి కోతలు కోసిన తరువాత పైరుని పొలంలో పడుకోబెట్టిన తరువాత వచ్చే రాకాసి తుఫానులుకి మొత్తం ఊడ్చుకుపోతోంది. దీనివల్ల యువత వ్యవసాయం వైపు మొగ్గుచూపడం లేదు.

ఇదిలా ఉండగా, ఇంకోటి, కేంద్రము మరియు రాష్ట్రము ప్రకటించే స్వయం ఉపాధి పథకాలు–సబ్సిడీలు ఒక్కమాట నిజాయితీగా చెప్పనా.. ఈ ఉపాధి పథకాల గురించి చాలాచాలా మంది యువతకు తెలియదు. ఆ! ఆ ఉపాధి పథకాలు ఆయా పార్టీ కార్యకర్తలకే తప్ప మనకి కాదు అనే బలమయిన భావన యువతలో ఉంది. అందుకని మాగ్జిమమ్ యువత ఆ వైపు వెళ్ళరు.

ఇక సొంత వ్యాపారం అంటారా? ఒకటి, డబ్బుండాలి, కొన్నాళ్ళ నష్టాలనంతరం దానిది దానికి సరిపోయి ఆనక సంవత్సరాల అనంతరం లాభాల బాట పడతాయి. అప్పుడు దాకా ఆ వ్యాపారానికి అద్దెలు, ఎంప్లాయిస్‌కి జీతాలు భరిస్తూ పోవాలి. లేదా పెట్టిన వ్యాపారం హరి అంటోంది.

సరే, ఇదీ కాదూ, దేశం విడిచి దుబాయి వెళదాం అనుకున్నాం అనుకోండి! ఆహా! అసలు అనుకున్నామనుకోండి. దేశం కాని దేశం. మీడియేటర్ల మోసాలు, దుబాయి నుండి ఆర్తనాదాలు, ఇదీ అంత ఈజీ టాస్కు కాదు. ఇన్ని వాస్తవాలున్నాయి కనుకనే కుదురుగా కూర్చొని ఒక సర్కారీ కొలువు సాదిద్దాం. అంటే, ఇక్కడ జాబ్ రావటానికి పంచవర్ష ప్రణాళిక. ఒక్కోసారి పుష్కరకాలం కూడా పడుతోంది. ఒక నిరుద్యోగి తన 15 సంవత్సరాల న్యాయపోరాటం అనంతరం హానరబుల్ కోర్టు ద్వారా ఉద్యోగం తెచ్చుకోగలిగారని మొన్ననే సోషల్ మీడియాలో చూసినాం.

కనుక నేడు యువత పద్మవ్యూహంలో ఉండిపోతున్నారు. గొప్ప గొప్ప ఉద్యోగాలు అవసరం లేదు. బతకడానికి ఒక గవర్నమెంటు కొలువు అది చిన్నదయినా చాలు అన్న ఆలోచనను నేటియువత చేస్తున్నారు. 20నుండి 30 సంవత్సరాల మధ్య యువత సెటిల్ అయిపోవాలి. కానీ నేడు గవర్నమెంట్ జాబ్ రావాలంటే 40సం.లు పడుతున్నాయి. జీవితంలో జాబ్ ఒక్కటే కాదు కదా. దానికి అనుకొని పెళ్ళి, పిల్లలు, బాధ్యతలు అన్నీ ఉంటాయి. అపుడే కదా ఉన్నంతలో పరిపూర్ణ జీవితం. యూత్‌లో ఉన్నపుడు యువత ఎమోషనల్‌గా ఉంటారు. ఆ ఎమోషన్‌ని పరిపాలనలోకి మళ్లించగలిగితే మెరుగైన రాష్ట్రాభివృద్ధి జరుగుతుంది.



హిస్టరీ రఫీసార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

## డియస్సీ టెట్ ప్రత్యేకం జాగ్రఫీ



| నది | జన్మస్థలం | పొడవు |
|---|---|---|
| సింధూ | కైలాసగిరి కొండల్లోని (టిబెట్) మానససరోవర్) | 2885 కి.మీ. |
| గంగా | భగీరథ మరియు అలకనంద – దేవప్రయాగ (ఉత్తరాఖండ్) | 2525 కి.మీ. |
| బ్రహ్మపుత్ర | టిబెట్‌లోని కైలాసగిరి కొండల్లో 'షమ్‌యంగ్ ధమ్' | 2900 కి.మీ. |
| గోదావరి | మహారాష్ట్రలోని నాసిక్ సమీపంలోని త్రయంబక్‌లోని భౌలే సరస్సు | 1465కి.మీ. |
| కృష్ణా | మహారాష్ట్రలోని మహాబలేశ్వర్‌లోని నీటిబుడగ | 1440 కి.మీ. |
| తుంగభద్ర | కర్ణాటకలోని వరాహగిరి కొండలు | 531 కి.మీ. |
| పెన్నానది | కర్ణాటకలోని నంది దుర్గ కొండలు | 597 కి.మీ. |
| కావేరి | కర్ణాటకలోని బ్రహ్మగిరి కొండల్లో తలైకావేరి | 805కి.మీ. |
| మహానది | ఛత్తీస్‌ఘడ్‌లోని దండకారణ్యంలోని సిహావా | 858కి.మీ. |
| నర్మదా | మధ్యప్రదేశ్‌లోని వింధ్యసాత్పూరా పర్వతాలలోని అమర్‌కంటక్ | 1312 కి.మీ. |
| తపతి | మధ్యప్రదేశ్‌లోని సాత్పూరా కొండల్లో గల ముత్తాయి | 724 కి.మీ. |
| జీలం | పీర్ పంజాబ్‌లోని వెరినాగ్ వద్ద | 725 కి.మీ. |
| చీనాబ్ | బారాలాప్చాల కనుమ వద్ద | 1180 కి.మీ. |
| రావి | కుల్లు కొండలలోని (హిమాచల్ ప్రదేశ్) రోహితంగ్ కనుమ వద్ద | 720 కి.మీ. |
| బియాస్ | హిమాచల్‌ప్రదేశ్‌లోని రోహితంగ్ కనుమ వద్ద గల బియాస్ కుంజ్ | 460 కి.మీ. |
| సట్లెజ్ | మానససరోవర్‌లోని రాకాసి సరస్సు | 1400 కి.మీ. |
| యమున | ఉత్తరాఖండ్‌లోని బందర్‌పూంచ్‌లోని యమునోత్రి హిమానీనదం | 1376 కి.మీ. |
| సోన్ | మధ్యప్రదేశ్‌లోని అమర్‌కంటక్ పీఠభూమి | 784 కి.మీ. |
| హుగ్లీ | ఫరక్కా వద్ద గంగా నుండి విడిపోయిన కుడివైపు శాఖ | 260 కి.మీ. |
| దామోదర్ | చోటానాగ్‌పూర్ పీఠభూమిలోని (జార్ఖండ్) పలమావు కొండలలో | 540 కి.మీ. |
| చంబల్ | మాళ్వా పీఠభూమిలోని మౌ వద్దగల సింగార్ చౌరి నుండి (మధ్యప్రదేశ్) | 960 కి.మీ. |
| బరాక్ | మణిపురి కొండలలోని జప్వా శిఖరం వద్ద | 902 కి.మీ. |
| సియోనాథ్ | ఛత్తీస్‌ఘడ్‌లోని పానబరాస్ కొండలు | 345 కి.మీ. |
| సబర్మతి | ఆరావళి పర్వతాలలో ఉదయ్‌పూర్ జిల్లాలోని మేవార్ వద్ద గల దేబార్ సరస్సు | 371 కి.మీ. |
| భరత్ పూజ | కేరళలోని అన్నామలై కొండలు | 251 కి.మీ. |
| పెరియార్ | పశ్చిమ కనుమల్లోని శివగిరి శిఖరం వద్ద | 228 కి.మీ. |
| పంపా/పంబా | కేరళలోని పులాచిమలై కొండలు | 177 కి.మీ. |
| వంశధారా | తూర్పు కనుమల్లో తౌముల్ రాంపూర్ (ఒడిశాలోని కలహండి) | 254 కి.మీ. |
| నాగావళి | ఒడిశాలోని తౌముల్ రాంపూర్ (కలహండీ) | 256 కి.మీ. |
| బ్రాహ్మణి | సౌత్ కోయిల్ నది మరియు సంఖ్ నదుల కలయిక | 480 కి.మీ. |
| సువర్ణరేఖ | చోటానాగ్‌పూర్ పీఠభూమి (రాంచీ/నగ్రీ/పిస్కో) | 395 కి.మీ. |

### కడప జిల్లా లో ఆదిమానవుని అవశేషాలు లభ్యం

కడప జిల్లా బద్వేలు, సిద్దవటం, మైదుకూరు పరిధిలోని లంకమల అభయారణ్యంలోని కొండల్లో వేల సంవత్సరాల నాటి ఎన్నో చారిత్రక వింతలు, విశేషాలు పురావస్తు శాఖ పరిశోధనల్లో బయటపడుతున్నాయి. మల్లుగాని బండ (గవి) వద్ద రాతియుగం నాటి ఆదిమానవుడు గీసిన జంతువులు, మనుషులను పోలిన కొన్ని రేఖా చిత్రాలను గుర్తించారు. తెలుపు రంగుతో గీసిన రేఖా చిత్రాల్లో అడవి జంతువులు, ఆహార వ్యవహారాలకు సంబంధించినవి ఉన్నాయి. ఎరుపు రంగుతో వేసిన బొమ్మల్లో గుర్రం, రాజు, సైన్యం, ఖడ్గం వంటి ఆయుధాలు, ఆవులు ఇలాంటి నాగరిక జీవన ప్రమాణ అంశాలు ఉన్నాయి. ఇక్కడ శివలింగం, తప్పెట్లు, డోలుతో ఊరేగింపుగా వెళుతున్నట్లు, కొరడా పట్టుకుని పోతురాజులాగా ఉన్న రేఖాచిత్రాలను గమనిస్తే.. ఈ ప్రాంతంలో ఆధ్యాత్మిక కోణంలో పరిశోధనకు అవకాశాలు కనిపిస్తాయి. జంతువులను వేటాడి జీవించే వాళ్లు. వేటాడిన జంతువులను కాల్చుకుని తిన్నారు అనడానికి ఇక్కడ ఆదిమానవుని కాలం నాటి బొగ్గులు దొరికాయి.



పాదం సుధాకర్ ఫ్యాకల్టీ, హైదరాబాద్.

# TG Intermediate Model Question Papers

# COMMERCE



## Intermediate Commerce 2nd Year Model Paper

**Time : 3 Hrs** **Marks : 100M**

**Part - 1 (50 Marks)**

**SECTION - A**

**I. Answer any two of the following questions not exceeding 40 lines each. 2x10=20**

1. Write the differences between money market and capital market.
2. Explain SEBI Powers and fuctions.
3. Explain Principal Sir Management.

**SECTION - B**

**I. Answer any four of the following questions not exceeding 20 lines each. 4x5=20M**

4. Write the differences between Primary Market and Secondary Market.
5. Write Internet Banking Advantages.
6. What are the thrust area of investment identified by the government of Telangana.
7. State the features of Insurance.
8. Wright any five differences between internal trade and five international trade.
9. Write any five principles of directing.

**SECTION - C**

**II. Answer any five of the following questions not exceeding 5 lines each : 5x2=10M**

10. Mutual Funds
11. Drone Enterpreneur.
12. Whole Life Policy.
13. Bridge Loan
14. Letter of Credit.
15. Staffing.
16. Stag
17. NEFT

**PART-II (50 Marks)**

**SECTION - D**

**III. Answer the following question 1x20=20M**

18. Raju and Reddy are partners sharing profit and losses in the ratio of 3:2 respectively. Their Balance sheet as on 31st March 2024 was as follows :

| Liabilities | Amount | Assets | Amount |
|---|---|---|---|
| Creditors | 2,500 | Cash | 2,000 |
| Bills Payable | 1,000 | Debtors | 2,000 |
| General Reserve | 2,000 | Stock | 5,000 |
| Capital | | Machinery | 3,000 |
| Raju | 12,000 | Building | 9,500 |
| Reddy | 4,000 | | |
| | 21,500 | | 21,500 |

On 1st April 2024, they admitted Mr. Rao into partnership for 1/4th share in future profit on the allowing conditions :

a) Rao was to bring Rs. 4,000 towards capital and Rs.2,000 towards goodwill in cash.

b) Stock depreciated by 10%

c) Machinery depreciated by 10%

d) Create a provision for Bad Debts @10% on Debtors.

e) Buildings value to be appreciated by 20%

Prepare necessary Ledger Accounts and Balance sheet of new Firm.

**SECTION - E**

**IV. Answer any one of the following Question 1x10=10M**

19. Hari of Hyderabad consigned goods values at Rs.30,000 to Giri of Guntur.

Hari Paid cartage and other expenses Rs. 2,000

Giri sent the account sales with the following information :

1. 50% of the goods sold for Rs. 25,000
2. Giri incurred expenses Rs. 200
3. Giri entitled to receive commission @ 10% on sales. Bank draft was closed for the balance due.

Prepare the necessary ledger. accounts in the book of Hari.

20. From the following Receipts and payments Account, Prepare the Income and Expenditure Account of Warangal reports. Sports club for the year Ending 31-03-2020

Dr Receipts and Payments A/c Cr.

| Receipts | Amount | Payments | Amount |
|---|---|---|---|
| To Subscription | 20,000 | By Buildings | 40,000 |
| To Donations | 50,000 | By Furniture | 10,000 |
| To life membership Fees | 3,000 | By Sports Material | 5,000 |
| To Income on Sports | 17,000 | By Expenditure on sports | 7,000 |
| To Sundry Receipts | 5,000 | By News Papers | 2,000 |
| To sales of old Newspapers | 1,000 | By land Maintenance Expenses | 4,000 |
| | | By Balance Cld | 28,000 |
| | 96,000 | | 96,000 |

Adjustments :

a) Capitalise the 50% of Donations and life membership Fee

b) Outstanding Subscriptions Rs. 10,000

c) Provide for Depreciation on Furniture 10% and Building 10% and sports material 10%

**SECTION - F**

**V. Answer any two of the following Questions : 2x5=10M**

21. From the following details, prepare receipts and payments.

| Account | Rs, |
|---|---|
| Opening Balance of Cash | 15,000 |
| Opening Bank Balance | 45,000 |
| Subscriptions Collected | 80,000 |
| Entertainment Show Receipts | 40,000 |
| Computer Purchased | 30,000 |
| Entrance Fee Received | 20,000 |
| Tournment Expenses | 30,000 |
| Entertainment Show Expenses | 18,000 |
| Paid for Periodicals | 12,000 |
| Salaries Paid | 12,000 |
| Rent Paid | 40,000 |
| Cash in hand at close | 18,000 |

22. Write any five differences between the consignment and sales?
23. Pavan purchased a machine on 01-04-2019 for Rs. 50,000/-. Depreciation is provided at the rate of 10%. Under straight line method. The machine was sold on 31-03-2022 for Rs.30,000. Prepare Machinery account by assuming that the accounts are closed at the end of the financial year.
24. Write any five features of computerized accounting.

**SECTION - G**

**VI. Answer any five of the following questions not exceeding 5 lines.**

**5x2=10M**

25. What is Obsolescene?
26. Define the term Depreciation?
27. What is consignment?
28. What is Donation?
29. X and Y are parters sharing profit and losses in the ........... . They decided to admit Z for 1/5th share in profit. Calculate the new profit sharing ratio of X,Y and Z.
30. What is Goodwill?
31. What is computerized Accounting?
32. What is Tally?



**G. CHIRANJEEVI RAO**

**Sr. Faculty,**

**Hanuma Konda**

# CUET UG-2025

సెంట్రల్ యూనివర్సిటీల్లో డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే సీయూఈటీ యూజీ 2025 షెడ్యూల్‌ను జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) విడుదల చేసింది. ఈ పరీక్షలను మే 8వ తేదీ నుంచి జూన్ 1 వరకూ నిర్వహిస్తారు. మార్చి 1 నుంచే దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం అయింది. మార్చి 22వ తేదీ వరకూ దరఖాస్తు చేసుకోవచ్చు. పరీక్ష తేదీలు పూర్తి వివరాలను త్వరలో వెల్లడిస్తామని ఎన్‌టీఏ ప్రకటించింది. విద్యార్థులు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి వివరాలు తెలుసుకోవడానికి అధికారిక వెబ్‌సైట్ https://cuet.nta.nic.in చూడాలి.

**13 భాషల్లో పరీక్షలు :**

దేశవ్యాప్తంగా 13భాషల్లో CUET UG 2025 పరీక్షలు జరుగుతాయి. ఇంగ్లిష్, హిందీ, అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళం, తెలుగు, ఉర్దూ భాషల్లో పరీక్షలుంటాయని ఎన్‌టీఏ స్పష్టం చేసింది. సీయూఈటీ యూజీ పరీక్షని కేంద్ర ప్రభుత్వం 2022లో ప్రవేశపెట్టింది. ఈ ప్రవేశ పరీక్షల ద్వారా కేంద్ర, రాష్ట్ర, కొన్ని ప్రైవేటు యూనివర్సిటీల్లో డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. అందరికీ సమాన అవకాశాలు కల్పించాలన్న జాతీయ విద్యా విధానం లక్ష్యం ప్రకారం.. పరీక్షల్లో విద్యార్థుల భాషలో, స్పెషలైజేషన్ సబ్జెక్టుల్లో, జనరల్ ఆప్టిట్యూడ్‌లో నైపుణ్యాన్ని పరీక్షిస్తారు.

**పోటీ ఎలా ఉంటుంది...**

2024లో సీయూఈటీ యూజీకి 13.47 లక్షల మంది హాజరయ్యారు. ఈసారి కూడా భారీ సంఖ్యలోనే రిజిస్ట్రేషన్లు జరగుతాయని అంచనా వేస్తున్నారు.

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (NTA) CUET UG 2025 కోసం దరఖాస్తు ఫారమ్‌లను తాజాగా అందుబాటులోకి తీసుకొచ్చింది. ఆసక్తిగల అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ https://cuet.nta.nic.in ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

“సీయూఈటీ యూజీ పరీక్ష 2025 నుంచి CBT (కంప్యూటర్ ఆధారిత పరీక్ష) మోడ్‌లో మాత్రమే నిర్వహించబడుతుంది. ఈ పరీక్షలో సబ్జెక్టుల్ని 63 నుంచి 37కు తగ్గించారు. గతంలో అభ్యర్థులు గరిష్ఠంగా ఆరు సబ్జెక్టులకు పరీక్ష రాసే అవకాశం ఉండేది. కానీ ఇకపై దాన్ని 5 సబ్జెక్టులకు కుదిస్తున్నారు.

ఆయా సబ్జెక్టులను బట్టి గతంలో పరీక్ష వ్యవధి 45 నిమిషాల నుంచి 60 నిమిషాలుగా ఉండేది. ప్రస్తుతం ఆ వ్యవధిని 60 నిమిషాలుగా నిర్ణయించడంతో పాటు ఆప్షనల్ ప్రశ్నల కాన్సెప్ట్‌ను సైతం రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# Previovs Paper

# APPSC Group-2 Mains

# జనరల్ స్టడీస్ పేపర్-1

**1. క్రింది వాటిలో ఆంధ్రాలోని రాక్షసి గుళ్ళను గురించి సరికానిది ఏది?**

1. అత్యధిక ఆంత్రోపొమోర్ఫిక్ శ్మశాన వాటికలు తిరుపతిలో ఉన్నాయి.
2. సిస్ట్ సమాధులు అత్యధికంగా విశాఖపట్నంలో ఉన్నాయి.
3. సార్కొఫేగస్ మట్టి శవపేటికలు, చిత్తూరు మరియు అనంతపురం జిల్లాలలో ఎక్కువగా ఉన్నాయి.
4. కృష్ణా మరియు చిత్తూరు జిల్లాలలో డోల్మెన్ శవపేటికలు ఎక్కువగా ఉన్నాయి.

**2. ప్రకటన (ఎ) - "గాథా సప్తశతి" అనే కవితా సంకలనం ప్రధానంగా ప్రేమ నేపథ్యానికి సంబంధించినది.**

**ప్రకటన (బి) - గుణాఢ్యుడు సంస్కృతంలో బృహత్కథను రచించాడు.**

1. ఎ మరియు బి రెండూ నిజం
2. ఎ మరియు బి రెండూ తప్పు
3. ఎ నిజం కాని బి తప్పు
4. ఎ తప్పు కాని బి నిజం

**3. విజయపురి ఇక్ష్వాకులను గూర్చి క్రింది ప్రకటనలలో సరికానిది ఏది?**

1. పురాణాలు ఇక్ష్వాకులను 'శ్రీపర్వతీయులు' అని పేర్కొన్నాయి.
2. విజయపురి ఇక్ష్వాకులు వారి శాసనాలలో తాము అయోధ్య ఇక్ష్వాకుల సంతతి వారమని చెప్పుకున్నారు.
3. విజయపురి ఇక్ష్వాకులకు ఉజ్జయినిశక/ పశ్చిమ సాత్రపా రాజులతో వివాహ సంబంధం ఉంది.
4. వీరపురుషదత్తుని కాలం ఆంధ్ర బౌద్ధమత చరిత్రలో స్వర్ణయుగం.

**4. క్రింది ఇచ్చిన రాజులలో 'జనాశ్రయ' బిరుదు కలిగి ఉన్న విష్ణుకుండిన రాజు ఎవరు?**

1. గోవిందవర్మ 2. ఇంద్రభట్టారకవర్మ
3. విక్రమేంద్రవర్మ 4. మాధవవర్మ

**5. విజయవాడలో 'నెడుంబ వసతి' అనే జైన ఆలయాన్ని అయ్యన మహాదేవి నిర్మించింది. ఆమె ఎవరి పట్టమహిషి?**

1. గుణగ విజయాదిత్యుడు
2. జటాచోడ భీముడు 3. కుబ్జ విష్ణువర్ధనుడు
4. జయసింహ వల్లభుడు

**6. రాజధానిని అమరపురి నుండి దెందులూరుకు మార్చిన విష్ణుకుండిన రాజు ఎవరు?**

1. విక్రమేంద్రవర్మ 2. మాధవవర్మ
3. గోవిందవర్మ 4. మంచన భట్టారక

**7. ధ్రువీకరణ (ఎ) - శాతవాహనానంతర యుగంలో రోమ్‌తో వాణిజ్యం వర్ధిల్లింది.**

**కారణం (ఆర్) - శాతవాహనుల తర్వాత ఏ రాజు కూడా నౌకాముద్రగల నాణేలు ముద్రించలేదు.**

1. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజము మరియు (ఆర్), (ఎ)ను వివరిస్తుంది.
2. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజము మరియు (ఆర్), (ఎ)ను వివరించదు.
3. (ఎ) నిజం, కాని (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు, కాని (ఆర్) నిజం.

**8. క్రింది ప్రకటనలలో ఏది/ఏవి తప్పు?**

ఎ. పాత రాతియుగపు భిల్లసుర్గం గుహలు అనంతపురం జిల్లాలో ఉన్నాయి.

బి. నంద్యాల జిల్లాలో ఉన్న బేలూం గుహలు భారతదేశంలో రెండో అతి పొడవైన గుహలు.

సి. జంతువుల ఎముకలతో చేసిన ఎగువ ప్రాచీన శిలాయుగం నాటి పనిముట్లు భారతదేశం అంతటిలో కల్లా ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు మరియు ముచ్చట్ల చింతామణిగని గుహలలో మాత్రమే లభించాయి.

1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ మాత్రమే 4. సి మాత్రమే

**9. క్రింది ప్రకటనలలో శాతవాహనులను గూర్చి నిజం కాని ప్రకటన ఏది?**

1. పురాణాలలో వారిని ఆంధ్ర భృత్యులని పేర్కొన్నారు.
2. వారు ప్రాకృత మరియు ద్రావిడ లిపిలతో కూడిన ద్విభాషా నాణేలను ముద్రించారు.
3. వారు బౌద్ధం మరియు హిందూ మతాలను పోషించారు.
4. వారికి కాకతీయులతో వైవాహిక బంధం ఉంది.

**10. నన్నయ భట్టుని గూర్చి ఈ క్రింది ప్రకటనలలో సరైనవి ఏవి?**

1. తెలుగు కవి అయిన నన్నయ భట్టు సంస్కృత కావ్యమైన మహాభారతంను తెలుగులోకి ఆంధ్ర మహాభారతంగా అనువదించారు.
2. తెలుగు వ్యాకరణం గూర్చి నన్నయ సంస్కృతంలో ఆంధ్ర శబ్ద చింతామణిని కూడా రచించారు.
3. రాజ రాజ నరేంద్రుడు నన్నయకు నందంపూడి అగ్రహారాన్ని దానం చేసారు.

1. 1 మరియు 2 2. 1 మరియు 3
3. 2 మరియు 3 4. 1,2,3

**11. క్రింది ప్రకటనలలో సరికానిది(వి) ఏది/ఏవి?**

1. శక్తివర్మ మొదటిరాజ రాజ చోళుని కుమార్తె కుందవైని వివాహం చేసుకున్నాడు.
2. రాజరాజ నరేంద్రుడు మొదటి రాజేంద్ర చోళుని కుమార్తె అమ్మంగైదేవిని వివాహం చేసుకున్నాడు.
3. రాజేంద్ర చాళుక్యుడు రెండో రాజేంద్ర చోళుని కుమార్తె మధురాంతకిని వివాహం చేసుకున్నాడు.

1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 1 మరియు 3 మాత్రమే
4. 1 మరియు 2 మాత్రమే

**12. క్రింది ప్రకటనలలో సరికానిది (వి) ఏది/ఏవి?**

ఎ. రెండో విజయాదిత్యుడు 108 ఆలయాలను నిర్మించాడు.

బి. రాజ రాజ నరేంద్రుడు బిక్కవోలులో రాజరాజేశ్వర ఆలయాన్ని నిర్మించాడు.

సి. చాళుక్య భీముడు ద్రాక్షారామంలో భీమేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించాడు.

1. ఎ మరియు సి 2. బి మరియు సి
3. బి మాత్రమే 4. సి మాత్రమే

**13. క్రింది ఏ ఆలయ నిర్మాణం, పల్లవ మరియు తొలి చాళుక్యుల నిర్మాణ ప్రభావంతో కూడిన స్వతంత్ర చాళుక్య -చోళుల నిర్మాణ శైలిని ఉదహరిస్తుంది?**

1. బృహదీశ్వర ఆలయం
2. ద్రాక్షారామ ఆలయం
3. పద్మాక్షి ఆలయం 4. పైవన్నీ

**14. జాబితా-1 మరియు జాబితా-2 లను జతపరచి క్రింది ఇచ్చిన వాటిలో సరి అయిన సమాధానాన్ని గుర్తించండి.**

| జాబితా-1 (రచయితలు) | జాబితా-2 (రచనలు) |
|---|---|
| ఎ. కేతన | 1. మార్కండేయ పురాణం |
| బి. మారన | 2. నిర్వచనోత్తర రామాయణం |
| సి. తిక్కన | 3. ఆంధ్ర భాషా భూషణం |
| డి. మంచెన | 4. కేయూరబాహు చరిత్ర |

కోడ్‌లు:

1. ఎ-1,బి-2,సి-3,డి-4
2. ఎ-3,బి-1,సి-2,డి-4
3. ఎ-2,బి-1,సి-3,డి-4
4. ఎ-2,బి-1,సి-4,డి-3

**15. క్రింద ఇచ్చిన ఏ చాళుక్య-చోళ రాజ ప్రతినిధి తన పట్టాభిషేకాన్ని జననాథపురం (ద్రాక్షారామం)లో జరుపుకున్నాడు మరియు సర్వలోకాశ్రయ, శ్రీ విష్ణువర్ధన బిరుదులను పొందాడు?**

1. రాజరాజ చోళ గంగ 2. విక్రమ చోళ
3. ముమ్మడి చోళ 4. పరాంతక చోళ

**16. ధ్రువీకరణ (ఎ) - గణపతిదేవుడు రెండో మనుమసిద్ధికి రాజ్యాన్ని పునరుద్ధరించాడు.**

**కారణం (ఆర్) - రెండో మనుమసిద్ధి కాలంలో నెల్లూరు చోడుల అధికారం ఉచ్ఛస్థితికి చేరుకుంది.**

1. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజము మరియు (ఆర్), (ఎ)ను వివరిస్తుంది.
2. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజము మరియు (ఆర్), (ఎ)ను వివరించదు.
3. (ఎ) నిజం, కాని (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు, కాని (ఆర్) నిజం.

**17. కాకతీయులను గూర్చి క్రింది ప్రకటనలలో సరైనవి ఏవి?**

1. తొలి కాకతీయ చక్రవర్తులు జైన ఆలయాలను నిర్మించారు.
2. కాకతీయ ఆలయాలలో చాళుక్య ఆలయ నిర్మాణం ప్రభావం కనిపిస్తుంది.
3. వేయి స్తంభాల గుడిని రుద్రేశ్వర, వాసుదేవ, సూర్యదేవులకు ఉద్దేశించిన త్రికూటాలయ శైలిలో నిర్మించారు.




1. 1 , 2 మాత్రమే
2. 1, 3 మాత్రమే
3. 2 , 3 మాత్రమే
4. 1,2,3

**18. తప్పుగా జతపరచిన దానిని గుర్తించుము.**

| రచయిత్రి | రచన |
|---|---|
| 1. గంగాదేవి | మరీచీ పరిణయం |
| 2. మొల్ల | రామాయణం |
| 3. తాళ్ళపాక తిమ్మక్క | సుభద్రా కళ్యాణం |
| 4. ఒడువ తిరుమలాంబ | వరదాంబికా పరిణయం |

**19. క్రింద ఇచ్చిన రెడ్డి రాజులను కాలక్రమానుసారంగా అమర్చండి**

ఎ. కుమారగిరి రెడ్డి
బి. అనవేమా రెడ్డి
సి. అనవోత రెడ్డి
డి. పెదకోమటి వేమా రెడ్డి

కోడ్‌లు :

1. డి,సి,బి,ఎ 2. ఎ,బి,సి,డి
3. బి,సి,డి,ఎ 4. సి,బి,ఎ,డి

**20. జాబితా - 1 మరియు జాబితా-2 లను జతపరచడం ద్వారా క్రింది వాటిలో సరి అయిన సమాధానాన్ని గుర్తించండి.**

| జాబితా-1 (రచయితలు) | జాబితా-2 (రచనలు) |
|---|---|
| ఎ. పాలుూరి మల్లన్న | 1. క్రీడాభిరామం |
| బి. వినుకొండ వల్లభరాయ | 2. గణితసార సంగ్రహం |
| సి. ఆర్యదేవ | 3. చిత్తశుద్ధి ప్రకరణ |
| డి. దిగ్నాగ | 4. ప్రమాణ సముచ్చయ |

కోడ్‌లు :

1. ఎ-1,బి-2,సి-3,డి-4
2. ఎ-2,బి-1,సి-4,డి-3
3. ఎ-2,బి-1,సి-3,డి-4
4. ఎ-3,బి-4,సి-1,డి-2

**21. జాబితా-1 మరియు జాబితా-2 లను జతపరచడం ద్వారా క్రింది వాటిలో సరి అయిన సమాధానాన్ని గుర్తించండి.**

| జాబితా-1 (శాసనం) | జాబితా-2 (పాలకులు) |
|---|---|
| ఎ. శనిగారం శాసనం | 1. మైలాంబ |
| బి. అనుమకొండ శాసనం | 2. గణపతిదేవ |
| సి. బయ్యారం శాసనం | 3. ప్రోలరాజ |
| డి. మోటుపల్లి శాసనం | 4. రుద్రదేవ |

కోడ్‌లు :

1. ఎ-4,బి-3,సి-1,డి-2
2. ఎ-1,బి-2,సి-3,డి-4
3. ఎ-3,బి-4,సి-1,డి-2
4. ఎ-2,బి-4,సి-3,డి-1

**22. క్రింది ప్రకటనలలో ఏది/ఏవి సరికానివి?**

ఎ. ప్రోలరాజుకు అరికేసరి అను బిరుదు ఉంది.

బి. ప్రతాపరుద్రుడు నాయంకర విధానంను ప్రవేశపెట్టాడు.

సి. శ్రీశైలంకు చెందిన రామేశ్వర పండితుని నుండి రెండో బేతరాజు శైవమత దీక్షను పొందాడు.

1. బి మరియు సి 2. ఎ మరియు సి
3. ఎ మాత్రమే 4. బి మాత్రమే

**23. ఈ క్రింది రచనలలో శ్రీనాథునిచే రచింపబడినది ఏది?**

1. హరవిలాసం 2. మదనవిలాసబాణం
3. శివరాత్రి మహాత్మ్యం 4. పల్నాటి వీర చరిత్ర

**24. శ్రీకృష్ణదేవరాయలు తన తీర ఆంధ్ర విజయాలకు చిహ్నంగా ఎక్కడ విజయస్తంభం ప్రతిష్టించాడు?**

1. ఉదయగిరి 2. పొట్నూరు
3. కొండవీడు 4. నాగార్జునకొండ

**25. ప్రకటన (ఎ) - బ్రిటీష్ తూర్పు ఇండియా కంపెనీ విధించిన ఉప్పు, పన్నును మోతుర్ఫ అంటారు.**

**ప్రకటన (బి) - బ్రిటీష్ తూర్పు ఇండియా కంపెనీ జమీందార్ల నుండి వసూలు చేసిన శిస్తును పేష్కష్ అంటారు.**

1. (ఎ) మరియు (బి) రెండు నిజం
2. (ఎ) మరియు (బి) రెండు తప్పు
3. (ఎ) నిజం కానీ (బి) తప్పు
4. (ఎ) తప్పు కానీ (బి) నిజం

**26. ధ్రువీకరణ (ఎ) - ఆంధ్ర ప్రాంతంలో స్థానిక నాయకులు లేనందువల్ల 1857 తిరుగుబాటు ఆంధ్ర ప్రాంతంలో ఎక్కువ ప్రభావం చూపలేదు.**

**కారణం (ఆర్) - అప్పటి నిజాం నవాబు అఫ్జల్ ఉద్దౌలా బ్రిటీష్ వారికి అనుకూల వైఖరి అవలంబించాడు.**

1. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజము మరియు (ఆర్), (ఎ)ను వివరిస్తుంది.
2. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజము మరియు (ఆర్), (ఎ)ను వివరించదు.
3. (ఎ) నిజం, కాని (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు, కాని (ఆర్) నిజం.

**27. క్రింది ప్రకటనలలో సరికానిది ఏది?**

1. కందుకూరి వీరేశలింగంను ఆంధ్రలో పునర్వికాస ఉద్యమ పిత గా కీర్తించారు.
2. ది క్రీసెంట్ అనే ఆంగ్ల వారపత్రికను ముట్నూరు కృష్ణారావు స్థాపించారు.
3. ఆంధ్ర పత్రిక తెలుగులోని మొదటి రాజకీయ వారపత్రిక
4. కృష్ణా పత్రికను 1902లో కొండా వెంకటప్పయ్య ప్రారంభించారు.

**28. జాబితా-1 మరియు జాబితా-2లను జతపరచడం ద్వారా క్రింద ఇచ్చిన వాటిలో సరి అయిన సమాధానాన్ని గుర్తించండి.**

| జాబితా-1 | జాబితా-2 |
|---|---|
| ఎ. కాకినాడ దొమ్మీ కేసు | 1. ఫిబ్రవరి 1909 |
| బి. బిపిన్ చంద్రపాల్ ఆంధ్రదేశ పర్యటన | 2. జులై, 1907 |
| సి. కోటప్పకొండ దొమ్మీ | 3. ఏప్రిల్ 1907 |
| డి. తెనాలి బాంబు కేసు | 4. ఏప్రిల్ 1909 |

కోడ్‌లు :

**జవాబులు :**

1)2, 2)3, 3)2, 4)4, 5)3, 6)2, 7)4, 8)3, 9)4, 10)1, 11)1, 12)3, 13)2, 14)2, 15)3, 16)3, 17)4, 18)1, 19)4, 20)3, 21)3, 22)4, 23)2, 24)2, 25)4, 26)2, 27)2, 28)3

# ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ 2025-26



**ఆంధ్రప్రదేశ్ దీర్ఘకాలిక అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని విజన్-2047 (స్వర్ణాంధ్రప్రదేశ్-2047) దిశగా ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అమరావతిలోని అసెంబ్లీలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.3,22,359.33 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. రాష్ట్ర పునర్నిర్మాణం ధ్యేయంగా వ్యవసాయ రంగానికి వెన్నుదన్నుగా నిలుస్తూ ఈ బడ్జెట్ లో అభివృద్ధి, సంక్షేమాలకు సమ ప్రాధాన్యత కల్పించారు. సంక్షేమ పథకాలు, విద్య, ఆర్థిక వ్యవస్థ, సాంకేతిక, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశ పెట్టిన తొలి పూర్తిస్థాయి బడ్జెట్ ఇది.**

2025–26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో రెవెన్యూ వ్యయం రూ.2,51,162కోట్లు, మూలధన వ్యయం అంచనా రూ.40,635కోట్లు, రెవెన్యూలోటు రూ.33,185కోట్లు, ద్రవ్యలోటు రూ.79,926 కోట్లుగా అంచనా వేశారు. ఇందులో వ్యవసాయానికి రూ.48 వేల కోట్లు కేటాయించారు.


**శాఖల వారీ- విభాగాల వారీగా కేటాయింపులు..**

- పాఠశాల విద్యకు-రూ.31,806 కోట్లు
- ఉన్నత విద్యకు- రూ.2,506 కోట్లు
- బీసీ సంక్షేమం-రూ.23,260 కోట్లు
- ఎస్సీల సంక్షేమం-రూ.20,281
- ఎస్టీల సంక్షేమం- రూ.8,159 కోట్లు
- అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమం- రూ.5,434 కోట్లు
- వైద్యారోగ్య శాఖ-రూ.19,265 కోట్లు
- పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ-రూ.18,848 కోట్లు
- జలవనరుల శాఖ-రూ.18,020 కోట్లు
- పురపాలక శాఖ-రూ.13,862 కోట్లు
- ఇంధన శాఖ-13,600 కోట్లు
- వ్యవసాయ అనుబంధ రంగాలకు- రూ.13,487 కోట్లు
- రవాణాశాఖ-రూ.8,785 కోట్లు
- సాంఘిక సంక్షేమం- రూ.10,909 కోట్లు
- ఆర్థికంగా వెనుకబడినవారి సంక్షేమంకోసం- రూ.10,619 కోట్లు
- పోలవరం ప్రాజెక్టుకు- రూ.6,705 కోట్లు
- అన్నదాత సుఖీభవ- రూ.6,300 కోట్లు
- జల్‌జీవన్ మిషన్‌కు రూ.2,800 కోట్లు
- మహిళా శిశు సంక్షేమం, వృద్ధులు, దివ్యాంగుల కోసం రూ.4,332 కోట్లు
- డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి రూ.3,486 కోట్లు
- రాష్ట్రీయ కృషి వికాస్ యోజనకు రూ.500 కోట్లు
- ధరల స్థిరీకరణ నిధికి రూ.300 కోట్లు
- దీన్‌దయాళ్ అంత్యోదయ యోజనకు రూ.745 కోట్లు
- రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు రూ.10కోట్లు
- ప్రకృతి సేద్యం ప్రోత్సాహానికి రూ.62 కోట్లు
- ఆదరణ పథకం కోసం రూ.1000 కోట్లు
- మనబడి పథకం కోసం రూ.3,486 కోట్లు
- తల్లికి వందనం కోసం రూ.9,407 కోట్లు
- అమరావతి నిర్మాణానికి రూ.6 వేల కోట్లు
- దీపం 2.0 పథకానికి రూ.2,601 కోట్లు
- రోడ్ల నిర్మాణం, మరమ్మతులు రూ.4,220 కోట్లు
- బాల సంజీవని పథకం కోసం రూ.1,163 కోట్లు
- ఎస్సీల గృహ నిర్మాణానికి రూ.50 వేలు..
- ఎస్టీల గృహ నిర్మాణానికి రూ.75 వేలు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ స్కాలర్‌షిప్పులకు రూ.3,377 కోట్లు
- పురపాలక శాఖకు రూ.13,862 కోట్లు
- స్వచ్ఛ ఆంధ్ర కోసం రూ.820 కోట్లు
- ఎస్సీ, ఎస్టీల ఉచిత విద్యుత్‌కు రూ.400 కోట్లు

ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ కేటాయింపులు చూస్తే అభివృద్ధి, సంక్షేమాలకు ప్రాధాన్యత కల్పించారని చెప్పవచ్చు. వ్యవసాయం, సంక్షేమ పథకాలు, విద్య, ఆర్థిక వ్యవస్థ, సాంకేతిక, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించారు.

పాఠశాల విద్య అభివృద్ధి కోసం రూ.31,806 కోట్లు కేటాయించారు. ఉన్నతవిద్య కోసం రూ.2506 కోట్లు కేటాయించారు. తల్లికి వందనం పథకం కోసం బడ్జెట్లో రూ 9,407 కోట్లను ప్రతిపాదించారు, అలాగే రూ.15 వేలు చొప్పున తల్లుల ఖాతాల్లో మే నెలలో నిధులు జమ చేస్తామని ప్రభుత్వం తెలిపింది. తొలిసారిగా తెలుగు భాషకు నిధులను కేటాయిస్తూ తెలుగు భాషాభివృద్ధికి రూ.10 కోట్లు కేటాయించారు. విశ్వ విద్యాలయాలలో నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారిస్తారు. పారిశ్రామిక అభివృద్ధి , నైపుణ్యాభివృద్ధి కోసం రూ.12,112 కోట్లు కేటాయించారు. సామాజిక సమ్మిళితత్వం , సాధికారత కోసం రూ.1,42,349 కోట్లు కేటాయించారు.

వ్యవసాయానికి రూ.48 వేల కోట్లు కేటాయించారు. స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడానికి రూ.29,655 కోట్లు కేటాయించారు. అన్నదాత సుఖీభవ పథకం అమలు కోసం రూ 6300 కోట్లు ప్రతిపాదించారు. రైతు అనుబంధ రంగాలకు 13,487 కోట్లు కేటాయింపు చేసారు. అన్నదాత సుఖీభవ పథకం మూడు విడతలుగా, కేంద్రం అమలు చేస్తున్న పీఎం కిసాన్ కలిపి అమలు చేస్తారు. ఈ పథకం కింద రైతుకు 20వేల రూపాయల సాయం అందిస్తారు. దీనిలో రాష్ట్ర ప్రభుత్వం వాటా 14,000 రూపాయలు కాగా కేంద్రం పీఎం కిసాన్ పథకం కింద 6000 రూపాయలు అందిస్తుంది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి 6,705 కోట్లను, సాగునీటి ప్రాజెక్టులకు 11,314 కోట్లను కేటాయించారు. ప్రకృతి వ్యవసాయం ప్రోత్సహించడానికి రూ.61 కోట్లు, మార్కెటింగ్ శాఖకు రూ.315 కోట్లు, సహకార శాఖకు రూ.239 కోట్లు, వ్యవసాయం యాంత్రీకరణ కోసం రూ.219 కోట్లు, పంట రుణాలపై వడ్డీ రాయితీ కోసం రూ.250 కోట్లు, ఎరువుల నిర్వహణకు రూ.40 కోట్లు, ఉచిత పంటల బీమా కోసం రూ.1,023 కోట్లు, రూ.48,340 కోట్లు కేటాయించారు.




మద్యపానం, మాదక ద్రవ్యాల వినియోగంపై వ్యతిరేక ప్రచారం కోసం బడ్జెట్లో ప్రత్యేక కేటాయింపులు చేశారు. నవోదయం 2.0 స్కీం కింద మద్యపాన, మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచారం కోసం కూడా నిధులను కేటాయించారు.

బడ్జెట్‌లో సంక్షేమం అభివృద్ధికి సమప్రాధాన్యం ఇచ్చామని కూటమి ప్రభుత్వం చెబుతుంటే ఎన్నికల హామీలకు నిధులు కేటాయింపులు చేయకుండా ప్రజలను మోసం చేశారని ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేశాయి. సూపర్ సిక్స్ హామీలు నమ్మి ప్రజలు కూటమి పార్టీలకు ఓటేస్తే సూపర్ సిక్స్ హామీలకు తగిన కేటాయింపులు చేయలేదని, బడ్జెట్లో నిరుద్యోగ భృతి ప్రస్తావనే లేకుండా నిరుద్యోగులను ప్రభుత్వం మోసం చేసిందని, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు సరిపడా నిధులు కేటాయించలేదని, బడ్జెట్‌తో ఏ వర్గానికీ న్యాయం జరగదని ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేశాయి.

మొత్తం బడ్జెట్ పరిశీలిస్తే వ్యవసాయం, సంక్షేమ పథకాలు, విద్య, సాంకేతిక, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. బడ్జెట్లో విస్మరించిన నిరుద్యోగ భృతి, జాబ్ కేలండర్ వంటి వాటిపై దృష్టి సారించాలి. స్వర్ణాంధ్ర సాధన దిశగా రూపొందించినట్లు చెబుతున్న ఈ బడ్జెట్ కేటాయింపుల అమలు పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి.

## ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సమగ్ర స్వరూపం

(అంకెలు రూ.కోట్లలో)

| వివరం | 2023–24 వాస్తవ గణాంకాలు | 2024–25 బడ్జెట్ అంచనాలు | 2024–25 సవరించిన అంచనాలు | 2025–26 బడ్జెట్ అంచనాలు |
|---|---|---|---|---|
| ఎ. ప్రారంభ నిల్వ | -53.54 | - 67.23 | -67.16 | - 67.16 |
| బి. రెవెన్యూ వసూళ్లు | 1,73,767.01 | 2,01,173.61 | 1,76,031.16 | 2,17,976.53 |
| 1. కేంద్ర పన్నుల్లో వాటా | 45,710.74 | 50,474.64 | 52,080.15 | 57,566.31 |
| 2. పన్ను ఆదాయం | 85,922.36 | 1,09,789.18 | 94,966.53 | 1,09,006.78 |
| 3. పన్నేతర ఆదాయం | 7,432.11 | 10,576.00 | 7,018.05 | 19,119.04 |
| 4. గ్రాంట్లు | 34,701.80 | 30,333.79 | 21,966.43 | 32,284.40 |
| సి. మూలధన వసూళ్లు | 79,775.92 | 93,253.64 | 98,576.60 | 1,04,382.80 |
| 5. బహిరంగ మార్కెట్ లోన్లు | 68,400.01 | 71,000.00 | 78,608.00 | 80,456.50 |
| 6. ఫ్లోటింగ్ డెబిట్ (గ్రాస్) | 594.49 | 0 | 1,500.00 | 0 |
| 7. కేంద్ర ప్రభుత్వం నుంచి రుణాలు | 5,011.15 | 18,249.77 | 16,244.00 | 21,700.00 |
| 8. ఇతర రుణాలు | 2,203.65 | 2,193.24 | 1,000.00 | 1,500.00 |
| 9. డిపాజిట్లు, లావాదేవీలు (నికరం) | 3,542.58 | 1,798.63 | 1,200.08 | 700.56 |
| 10. రుణాలు, అడ్వాన్సులు | 23.97 | 12.00 | 24.52 | 25.74 |
| 11. ఇతర వసూళ్లు | 0 | 0 | 0 | 0 |
| 12. కంటింజెన్సీ నిధి | 0.07 | 0 | 0 | 0 |
| డి. మొత్తం వసూళ్లు | 2,53,542.93 | 2,94,427.25 | 2,74,607.76 | 3,22,359.33 |
| ఇ. రెవెన్యూ వ్యయం | 2,12,449.56 | 2,35,916.99 | 2,24,342.63 | 2,51,162.5 |
| 13. ఇందులో వడ్డీ చెల్లింపులు | 29,481.16 | 28,795.72 | 30,944.36 | 34,998.12 |
| ఎఫ్. మూలధన వ్యయం | 23,330.48 | 32,712.84 | 24,072.46 | 40,635.72 |
| జి. రుణాలు, అడ్వాన్సులు | 730.53 | 1,298.43 | 1,002.95 | 6,130.95 |
| హెచ్. మూలధన చెల్లింపులు | 17,045.98 | 24,498.99 | 25,189.72 | 24,430.16 |
| ఐ. మొత్తం వ్యయం | 2,53,556.55 | 2,94,427.25 | 2,74,607.76 | 3,22,359.33 |
| జే. ముగింపు నిల్వ | -67.16 | -67.23 | -67.16 | -67.16 |
| కె. రెవెన్యూలోటు (బి-ఇ) | -38,682.55 | -34,743.38 | -48,311.47 | -33,185.97 |
| ఎల్. ద్రవ్యలోటు | -62,719.59 | -68,742.65 | -73,362.36 | -79,926.90 |
| ఎం. ప్రాథమిక లోటు | -33,238.43 | -39,946.93 | -42,418.00 | -44,928.78 |

**బడ్జెట్ ముఖ్యాంశాలు...**

- మూలధనం అంచనా వ్యయం రూ.40,635 కోట్లు
- రెవెన్యూ వ్యయం రూ.2,51,162 కోట్లు
- రెవెన్యూ లోటు రూ.33,185 కోట్లు
- ద్రవ్య లోటు రూ.79,926 కోట్లు
- మొత్తం బడ్జెట్ రూ.3,22,359.33 కోట్లు

**బడ్జెట్ లో ప్రభుత్వానికి వచ్చే ధనంలో.......**

- పన్నుల వాటా 50%
- పన్నేతర ఆదాయం 9%
- గ్రాంట్ ఇన్ ఎయిడ్ 15%
- కేంద్ర పన్నుల వాటా 26%

**అప్పుల రాక వివరాలు.......**

- కేంద్ర రుణాలు 21%
- ఇతర రుణాలు 1%
- సెక్యూరిటీల విక్రయం ద్వారా రుణాలు 77%
- డిపాజిట్లు, ట్రాన్సాక్షన్ల ద్వారా రుణాలు 1%

**బడ్జెట్ ప్రవేశపెట్టిన వారి వివరాలు**

- అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టింది – ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్
- శాసనమండలిలో బడ్జెట్ ప్రవేశపెట్టింది – మంత్రి కొల్లు రవీంద్ర
- అసెంబ్లీలో వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టింది – మంత్రి అచ్చెన్నాయుడు
- శాసనమండలిలో వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టింది – మంత్రి నారాయణ

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

2025 ROUND UP January

1 ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన రైలు CR-450 నమూనాను ఇటీవల ఏ దేశం ప్రారంభించింది?
1. ఫ్రాన్స్ 2. చైనా
3. రష్యా 4. భారతదేశం

2. నొప్పి లేని ఇంజెక్షన్ల కోసం సూది రహిత షాక్ సిరంజిలను ఏ సంస్థ అభివృద్ధి చేసింది?
1. IIT హైదరాబాద్ 2. IIT ఢిల్లీ
3. IIT బాంబే 4. IIT మద్రాస్

3. వివాద్ సే విశ్వాస్ పథకం ఏ రంగానికి సంబంధించినది?
1. వ్యవసాయం 2. పన్ను విధింపు
3. సైన్స్ అండ్ టెక్నాలజీ 4. విద్య

4.సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (CRPF) కొత్త డైరెక్టర్ జనరల్‌గా ఎవరు నియమితులయ్యారు?
1. A.P. మహేశ్వరి 2. ప్రకాష్ మిశ్రా
3. ఓ పి సింగ్ 4. వితుల్ కుమార్

5.సీనియర్ నేషనల్ పురుషుల హ్యాండ్‌బాల్ ఛాంపియన్ షిప్ 2024 టైటిల్‌ను ఏ రాష్ట్రం గెలుచుకుంది?
1. హర్యానా 2. కేరళ?
3. పంజాబ్ 4. రాజస్థాన్

6 వార్తల్లో కనిపించే మీర్‌క్యాట్ రేడియో టెలిస్కోప్ ఏ దేశంలో ఉంది?
1. ఆస్ట్రేలియా 2. రష్యా
3. దక్షిణాఫ్రికా? 4. చైనా

7.సంతోష్ ట్రోఫీ జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను ఇటీవల ఏ రాష్ట్రం గెలుచుకుంది?
1. పశ్చిమ బెంగాల్? 2. కేరళ
3. ఒడిషా 4. పంజాబ్

8.బిజినెస్ రెడీ (B-READY) అనేది ఏ సంస్థ యొక్క ప్రధాన నివేదిక?
1. అంతర్జాతీయ ద్రవ్య నిధి
2. ప్రపంచ బ్యాంకు?
3. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం
4. ప్రపంచ వాణిజ్య సంస్థ

9.క్వాంటంప్రాసెసర్ విల్లోను ఏ సంస్థ ప్రారంభించింది?
1. అమెజాన్ 2. మెటా
3. గూగుల్ ? 4. మైక్రోసాఫ్ట్

10. ఇటీవల మరణించిన ఎస్.మణిలాల్ ఏ రంగానికి సంబంధించినవారు?
1. జర్నలిజం 2. వర్గీకరణ?
3. క్రీడలు 4. రాజకీయాలు

11 షెందుర్నీ వన్యప్రాణుల అభయారణ్యం ఏ రాష్ట్రంలో ఉంది?
1. కేరళ? 2. తమిళనాడు
3. మహారాష్ట్ర 4. కర్ణాటక

12. పోషకాల ఆధారిత సబ్సిడీ (NBS) పథకంతో ఏ కేంద్ర మంత్రిత్వ శాఖ అనుబంధించబడింది?
1. సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ
2. రసాయనాలు మరియు ఎరువుల మంత్రిత్వ శాఖ?
3. వ్యవసాయ మంత్రిత్వ శాఖ
4. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ

13.జాతీయ SARAS మేళా 2025కి హోస్ట్‌గా ఉన్న రాష్ట్రం ఏది?
1. కర్ణాటక 2. కేరళ
3. మహారాష్ట్ర 4. గుజరాత్

14.ఇటీవల వార్తలలో కనిపించిన INS సూరత్ అంటే ఏమిటి?
1. ఫ్లీట్ ట్యాంకర్
2. కమోర్టా-క్లాస్ కొర్వెట్లు
3. అణుశక్తితో నడిచే విమాన వాహక నౌక
4. స్టెల్త్ డిస్ట్రాయర్

15.ఇటీవల వార్తల్లో కనిపించిన ట్రుబ్ ట్రైఫన్ ఏ ఏజెంట్ వల్ల వస్తుంది?
1. వైరస్ 2. ఫంగస్
3. బాక్టీరియా 4. ప్రోటోజోవా

16. భారతదేశపు మొట్టమొదటి కోస్ట్‌లైన్-వాడర్స్ బర్డ్ సెన్సస్ ఎక్కడ నిర్వహించబడింది?
1. పులికాట్ సరస్సు పక్షుల అభయారణ్యం, ఆంధ్రప్రదేశ్
2. మెరైన్ నేషనల్ పార్క్, జామ్‌నగర్
3. సత్పురా నేషనల్ పార్క్, మధ్యప్రదేశ్
4. నవాబ్‌గంజ్ పక్షుల అభయారణ్యం,ఉత్తర ప్రదేశ్

17. 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ వేదికగా ఏ నగరం ఉంది?
1. భోపాల్ 2. హైదరాబాద్
3. జైపూర్ 4. లక్నో

18.జెనెటిక్ ఇంజనీరింగ్ అప్రైజల్ కమిటీ (GEAC) ఏ మంత్రిత్వ శాఖ క్రింద పనిచేస్తుంది?
1. సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ
2. పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ
3. వ్యవసాయ మంత్రిత్వ శాఖ
4. ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ



19. నేల కాలుష్యాన్ని ఎదుర్కోవడానికి మరియు వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి ఇటీవల ఏ సంస్థ బ్యాక్టీరియాను అభివృద్ధి చేసింది?
1.IIT కాన్పూర్ 2.IIT మద్రాస్
3.IIT బాంబే 4.IIT గౌహతి

20.బ్రెజిలియన్ వెల్వెట్ చీమల జాతి ప్రధానంగా ఏ ఆవాసంలో కనిపిస్తుంది?
1. రెయిన్‌ఫారెస్ట్ 2. పొద ఎడారి
3. సవన్నా గడ్డి భూములు 4. పైవేవీ లేవు

21. లడ్కీ బహిన్ పథకాన్ని ప్రారంభించిన రాష్ట్రం ఏది?
1. మహారాష్ట్ర 2. గుజరాత్
3. కర్ణాటక 4. తమిళనాడు

22.బ్యాండెడ్ రాయల్ సీతాకోకచిలుక ఇటీవల ఏ రాష్ట్రంలో కనిపించింది?
1. అస్సాం 2. మిజోరం
3. త్రిపుర 4. సిక్కిం

23.కేంద్రీకృత పెన్షన్ చెల్లింపుల వ్యవస్థ (CPPS) ఏ సంస్థచే అమలు చేయబడింది?
1. ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (EPFO)
2. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI)
3. ఆర్థిక మంత్రిత్వ శాఖ
4. డిపార్ట్‌మెంట్ ఆఫ్ అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ & పబ్లిక్ గ్రీవెన్స్

24.ఇటీవల వార్తల్లో కనిపించిన మిథైల్ కోబాలమిన్, ఏ విటమిన్ యొక్క యాక్టివేట్ రూపం?
1. విటమిన్ డి 2. విటమిన్ ఎ
3. విటమిన్ B12 4. విటమిన్ K

25.ప్రజా వ్యయంలో పారదర్శకత మరియు జవాబు దారీ తనాన్ని మెరుగుపరచడానికి CAG ఉపయోగించే డిజిటల్ ప్లాట్‌ఫారమ్ పేరు ఏమిటి?
1. డిజిటల్ ట్రాన్స్‌పరెన్సీ టూల్‌కిట్ (DTT)
2. పబ్లిక్ స్పెండింగ్ ఎనలైజర్ (PSA)
3. ఓపెన్ డేటా కిట్ (ODK)
4. పైవేవీ లేవు

26. ప్రవాసీ భారతీయ దివస్ కన్వెన్షన్ 2025 ఏ నగరం హోస్ట్‌గా ఉంది?
1. చెన్నై 2. భోపాల్
3. భువనేశ్వర్ 4. హైదరాబాద్

27.షాహిద్ మధో సింగ్ హాత్ ఖర్చా పథకాన్ని ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది?
1. కర్ణాటక 2. రాజస్థాన్
3. గుజరాత్ 4. ఒడిషా

28.'పంచాయత్ సే పార్లమెంట్ 2.0' కార్యక్రమం ఏ గిరిజన నాయకుడి 150వ జయంతిని స్మరించు కుంటుంది?
1. బిర్సా ముండా 2. రాణి దుర్గావతి
3. తిరోత్ సింగ్ 4. లక్ష్మణ్ నాయక్

29.వార్తల్లో కనిపించిన బనిహాల్ బైపాస్ ఏ రాష్ట్రం/యూటీలో ఉంది?
1. సిక్కిం 2. అస్సాం
3. జమ్మూ మరియు కాశ్మీర్ 4. హిమాచల్ ప్రదేశ్

30. సక్షమ్ బేటి మరియు ఇ-దృష్టి కార్యక్రమాలను ఏ మంత్రిత్వ శాఖ ప్రారంభించింది?
1. హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ
2. విద్యా మంత్రిత్వ శాఖ
3.గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ
4. రక్షణ మంత్రిత్వ శాఖ

31 జనవరి 2025లో అధికారికంగా బ్రిక్స్‌లో పూర్తి సభ్యునిగా చేరిన దేశం ఏది?
1. సింగపూర్ 2. మారిషస్
3. ఇండోనేషియా 4. మలేషియా

32. ప్రపంచ యుద్ధ అనాథల దినోత్సవంగా ఏ రోజును జరుపుకుంటారు?
1. జనవరి 5 2. జనవరి 6
3. జనవరి 7 4. జనవరి 8

33.ప్రపంచంలో అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్‌లో భారతదేశం ర్యాంక్ ఎంత?
1. మొదటిది 2. రెండవది
3. మూడవది 4. నాల్గవది

34.ముఖ్యమంత్రి మైయ సమ్మాన్ యోజనను ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది?
1. ఒడిషా 2. జార్ఖండ్
3. బీహార్ 4. గుజరాత్

35.74వ సీనియర్ నేషనల్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్ షిప్‌కు ఆతిథ్యం ఇచ్చే రాష్ట్రం ఏది?
1. గుజరాత్ 2. ఉత్తరాఖండ్
3. మధ్యప్రదేశ్ 4. ఒడిషా

36 వార్తల్లో కనిపించిన కల్పేని ద్వీపం ఏ రాష్ట్రం/యూటీలో ఉంది?
1. లక్షద్వీప్
2. అండమాన్ మరియు నికోబార్
3. తమిళనాడు 4. పుదుచ్చేరి

37.భారత అంతరిక్ష పరిశోధనా సంస్థకు కొత్త అంతరిక్ష కార్యదర్శి మరియు ఛైర్మన్‌గా ఎవరు నియమితు లయ్యారు?
1. ప్రహ్లాద్ చంద్ర అగర్వాల్
2. అనిల్ భరద్వాజ్ 3. వి నారాయణన్
4. శివ ప్రసాద్

38.రోడ్డు ప్రమాద బాధితుల కోసం నగదు రహిత చికిత్స పథకం ప్రారంభించిన మంత్రిత్వ శాఖ ఏది?
1. ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ
2. రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ
3. ఆర్థిక మంత్రిత్వ శాఖ
4. హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ

39 .తిపేశ్వర్ వన్యప్రాణుల అభయారణ్యం ఏ రాష్ట్రంలో ఉంది?
1. గుజరాత్ 2. కర్ణాటక
3. మహారాష్ట్ర 4. కేరళ

40. ఇటీవల వార్తలలో కనిపించిన Twigstats అంటే ఏమిటి?
1. వాతావరణ విశ్లేషణ కోసం ఒక గణాంక నమూనా
2. పురాతన వాణిజ్య మార్గాలను మ్యాపింగ్ చేయడానికి ఒక సాధనం
3. అట్లాంటిక్ మహాసముద్రంలో కనుగొనబడిన కొత్త ఖనిజం
4. సమయ-స్తరీకరించిన పూర్వీకుల విశ్లేషణ సాధనం

41. ఫ్యూచర్ ఆఫ్ జాబ్స్ రిపోర్ట్ 2025ని ఏ సంస్థ విడుదల చేసింది?
1. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (WEF)
2. ప్రపంచ బ్యాంకు
3. అంతర్జాతీయ ద్రవ్య నిధి (IMF)
4. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (UNDP)

42. ఫ్లెమింగో ఫెస్టివల్ 2025ని ఏ రాష్ట్రంలో జరుపుకుంటారు
1. ఒడిషా 2. తమిళనాడు
3. కేరళ 4.ఆంధ్రప్రదేశ్?

43.భారతదేశం యొక్క మొట్టమొదటి కమర్షియల్ యుటిలిటీ-స్కేల్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ (BESS) ఏ ప్రదేశంలో ఉంది?
1. కిలోక్రి, దక్షిణ ఢిల్లీ
2. అమర్సర్, జైపూర్
3. ప్రయాగ్‌రాజ్, ఉత్తరప్రదేశ్
4. పోఖ్రాన్, జైసల్మేర్

**జవాబులు :**

| | | | | |
|---|---|---|---|---|
| 1)2 | 2)3 | 3)2 | 4)4 | 5)2 |
| 6)3 | 7)1 | 8)2 | 9)3 | 10)2 |
| 11)1 | 12)2 | 13)2 | 14)4 | 15)3 |
| 16)2 | 17)1 | 18)2 | 19)3 | 20)2 |
| 21)1 | 22)3 | 23)1 | 24)3 | 25)3 |
| 26)3 | 27)4 | 28)1 | 29)3 | 30)2 |
| 31)3 | 32)2 | 33)3 | 34)2 | 35)1 |
| 36)1 | 37)3 | 38)2 | 39)3 | 40)4 |
| 41)1 | 42)4 | 43)1 | | |



Dr. P. Harish,
Director
Perfect Academy,
Hyderabad.



# AP Intermediate Important Questions ECONOMICS

(Continued from last week....)

## JUNIOR INTER Economics Imp Questions

**2 Marks Questions**

1.Micro Economics (Mar.2010, Jun.2010)
2.Macro Economics (Mar.2011, Jun.2011, Mar.2012, May-2013)
3. Wealth concept
4. Value concept
5. Problems of an economy
6. Marginal Utility (Jun.2011)
7. Budget Line (or) Price Line (Mar.2011, Jun.2011, Mar-2015)
8. Indifference curve
9. Individual Demand Schedule
10. Demand Function
11. Veblen Goods (or) Prestigious Goods
12. Economic Statistics
13. Cross demand
14. Complementary goods
15. Cross Elasticity of Demand.
16. Characteristics of Land
17. Division of Labour
18. Supply function
19. Money costs
20. AC and MC relationship
21. AR and MR in perfect competition
22. AR and MR in Monopoly
23. What is Market? (Jun.2011)
24. Time based Markets
25. Monopolistic Competition (May-2013)
26. Oligopoly (March-2013)
27. Duopoly (March-2010, May-2013)
28. Quasi Rent (Mar.10, March-2013, May-2013)
29. Transfer Earnings
30.Money Wages (Mar.-2010, May.2012, May-2013)
31. Real Wages (March-2015)
32. Gross Interest
33. Net Interest (Mar.2011)
34. Gross Profit (March-2013)
35. Clearance house
36. Cost-push and demand-pull inflation
37. What is dispersion?
38. Explain the utility of coefficient of variation.
39. Arithmetic Mean
40. Marginal Rate of Substitution
41. Market demand schedule
42. Giffen's Paradox (or) Giffens Goods
43. GNP (Mar.2012, March-2015)
44. GNP at factor cost
45. GDP
46. NNP at factor cost
47.PercapitaIncome (Mar.2013, May. 2013)
48. Note Issue




49. Income Demand
50. Net Profit (March-2013)
51. Risk theory
52. Uncertainty theory

## Senior Inter Economics Important Questions

**10 Marks Questions**

1. Explain the importance of Agriculture in Economic Development
2. Describe the causes for low productivity in Agriculture and what are the measures required to improve theproductivity in agriculture sector?
3. How do you reduce inequalities in the distribution of Income and Wealth?
4. Bring out some of the poverty alleviations programmes undertaken by the Government of India.
5. Explain the causes of unemployment in India and what measures suggest to reduce unemployment in India?
6. Assess the impact of Green Revolution on Indian Economy.
7. Critically examine the Industrial Policy Resolution, 1991.
8. Describe the role of small scale industries in Indian economy.
9. Explain factors hindering economic development.
10. Analyze critically the characteristics of developing economics with special reference to India.
11. What are the different indices to measure human development? Explain them.

**5 Marks Questions**

1. Explain the importance of Tertiary Sector.
2. Explain the importance of tourism in India's economic development.
3. Write a note on Science & Technology.
4. Discuss the agricultural economy of A.P.
5. Examine the cropping pattern in India
6. Describe the strategies for attaining food security.
7. Identify the major industries in India.
8. Indicate the measures to solve the problems of small scale industries.
9. What are the causes of sickness of small scale industries in India?
10. Write a brief note on regional imbalances.
11. Discuss merits and demerits of disinvestment policy (or) privatization.
12. Describe the functions of GATT.
13. Describe the sectoral contributions to the Indian National Income.
14. Write a note on NITI AYOG.
15. What are the major causes for inequalities in the distribution of Income and Wealth?
16. Examine the different types of Unemployment.
17. Explain briefly different concepts of planning.
18. Discuss the types of pollutions.
19. Point out the reasons for environmental degradation.

**2 Marks Questions**

1. Multi-Dimensional Poverty Index
2. Balanced regional development
3. Sustainable Development
4. Reasons for rural - urban imbalances
5. Land Degradation
6. Concept of food security
7. Inclusive Growth
8. H.D.I. 6
9. Literacy Rate
10. National Rural Health Mission
11. Economic Growth
12. Economic Development
13. Human Capital
14. Human Poverty Index
15. Relative Poverty
16. Extractive Industry
17. IT Industry
18. Industrial Policy Resolution 1956
19. Small Industries Development Bank of India
20. Tertiary Sector
21. Infrastructure
22. Commercial Banks 58. IRDA
23. LIC
24. Domestic Tourism
25. International Tourism
26. MFN
27. TRIMs
28. Balance of Payments
29. Density of Population
30. Kalyana Lakshmi Pathakam
31. Mission Kakatiya
32. Swatch Telangana
33. Banking in Telangana
34. Alternative sources of Energy
35. Rural - Urban disparities
36. Railways in Telangana
37. Food Corporation of India (FCI)
38. Inclusive Growth
39. Types of Environment
40. Environmental Degradation
41. Liberalization
42. Privatization
43. GATT Objectives
44. WTO Objectives
45. Green Revolution
46. Industrial backward< ness

Dr. M.Reddi Ramu,
Professor, Viswam Engineering College (Autonomous),
Madanapalli



**రచనలకు ఆహ్వానం**

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**ఫిబ్రవరి 24 - మార్చి 2**

- అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గోల్డ్ కార్డు ఆఫర్ ప్రకటించారు. దీనితో సంపన్న శరణార్థులకు.. అమెరికా పౌరసత్వాన్ని ఇవ్వనున్నారు. అయిదు మిలియన్ల డాలర్ల(సుమారు 44 కోట్లు)కే అమెరికా పౌరసత్వం లభిస్తుంది. సుమారు 10 లక్షల గోల్డ్ కార్డులను మంజూరీ చేసే అవకాశాలు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు.
- రెండో ప్రపంచ యుద్ధం తర్వాత యూరప్‌లో అత్యంత భీకర యుద్ధంగా మారిన రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమై మూడేళ్లు పూర్తయ్యింది.
- ఒహియో గవర్నర్ పదవికి జరుగుతున్న ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని భారతీయ అమెరికన్, పారిశ్రామికవేత్త వివేక్ రామస్వామి ప్రకటించారు.
- అమెరికా విధించిన సుంకాలపై కెనడా ప్రధాని ట్రూడో తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.
- అమెరికాకు చెందిన ప్రైవేట్ అంతరిక్ష పరిశోధన సంస్థ 'ఫైర్‌ఫ్లై ఏరోస్పేస్' ప్రయోగించిన 'బ్లూ ఘోస్ట్' ల్యాండర్ చంద్రుని ఉపరితలంపై విజయవంతంగా కాలుమోపింది
- రష్యాతో జరుగుతున్న యుద్ధాన్ని ముగించేందుకు ఉక్రెయిన్‌తో కలసి బ్రిటన్, ఫ్రాన్స్ శాంతి ఒప్పందాన్ని రూపొందిస్తున్నాయని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ వెల్లడించారు.
- అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీల మధ్య జరిగిన సమావేశం రసాభాసగా ముగిసింది. ఉక్రెయిన్‌లో ఖనిజాల వెలికి తీత, రష్యాతో యుద్ధం ముగింపునకు సంబంధించి ఇద్దరు నేతలు మీడియా, పలువురు దౌత్యవేత్తల సమక్షంలో రష్యా యుద్ధం గురించి గొడవపడ్డారు.
- ఇంగ్లిష్‌ను అమెరికా అధికార భాషగా గుర్తిస్తూ ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉత్తర్వులు జారీచేశారు.
- జపాన్‌లోని షిజువోకా సెంట్రల్ ప్రిఫెక్చర్‌లో ఉన్న ఒక పార్కు విస్తీర్ణం కేవలం 2.6 చదరపు అడుగులతో ప్రపంచంలోనే అతి చిన్న పార్కుగా గిన్నిస్ ప్రపంచ రికార్డును సొంతం చేసుకుంది.
- గాజా స్ట్రిప్‌లోకి అన్ని రకాల సరుకులు, సరఫరాల రవాణాను ఇజ్రాయెల్ నిలిపేసింది.

## రాష్ట్రీయం

**ఫిబ్రవరి 24 - మార్చి 2**

- ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేసవ్, 2025-26కు గాను రూ. 3.22 లక్షల కోట్ల బడ్జెట్‌ను సమర్పించారు.
- ఏపీవ్యవసాయ మంత్రి అచ్చన్నాయుడు వ్యవసాయ బడ్జెట్‌ను రూ. 48,340 కోట్లుగా ప్రకటించారు.
- రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందిస్తామని ఏపీ ఆర్థిక మంత్రి ప్రకటించారు.
- "తల్లికి వందనం" పథకం అమలుకు రూ. 9,407 కోట్లు కేటాయించినట్లు ఏపీ ప్రభుత్వం ప్రకటించింది.
- యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి.
- ఇంటిగ్రేటెడ్ బీఈడీ (డిగ్రీ ప్లస్ బీఈడీ)లో 2025 విద్యా సంవత్సరంలో ప్రవేశానికి నిర్వహించే జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షకు(ఎన్‌సీఈటీ) ఎన్‌టీఏ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. 64 జాతీయ స్థాయి విద్యా సంస్థల్లో 6,100 సీట్లలో నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ (ఐటీఈపీ)లో ప్రవేశాలు పొందవచ్చు. దరఖాస్తుకు మార్చి 16 ఆఖరు తేదీ. వెబ్‌సైట్ https://exams.nta.ac.in/NCET.

## జాతీయం

**ఫిబ్రవరి 24 - మార్చి 2**

- కేంద్రం తమపై హిందీ భాషను రుద్దడానికి ప్రయత్నిస్తోందని అధికార డీఎంకే ఆరోపిస్తున్న నేపథ్యంలో మరో భాషా యుద్ధానికి రాష్ట్రం సిద్ధమని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ప్రకటించారు.
- 1984లో ఢిల్లీలో జరిగిన సిక్కు వ్యతిరేక అల్లర్లకు సంబంధించిన హత్య కేసులో కాంగ్రెస్ మాజీ ఎంపీ సజ్జన్ కుమార్‌కు ఢిల్లీ కోర్టు జీవిత ఖైదు విధిస్తూ తీర్పునిచ్చింది.
- 'బెళగావి'పై కర్ణాటక, మహారాష్ట్ర మధ్య మళ్లీ చిచ్చు రేగింది. రెండు రాష్ట్రాల మధ్య సంవత్సరాలుగా నడుస్తున్న సరిహద్దు వివాదం మళ్లీ తెరపైకి వచ్చింది.
- బాల్య వివాహాలను నివారించడానికి రాజస్థాన్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. పెళ్లి పత్రికలపై వధూవరుల పుట్టిన తేదీలు తప్పనిసరి అని పేర్కొంది.
- జాగ్వార్ ఫైటర్ దళానికి పూర్తిస్థాయిలో ఎంపికైన తొలి మహిళా పైలట్‌గా తనుష్క సింగ్ రికార్డ్ సృష్టించారు.







- స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ 'సెబీ' నూతన సారథిగా తుహిన్ కాంత పాండే యమితులయ్యారు.
- పార్లమెంట్‌లో ఈనెల 13న సంయుక్త పార్లమెంటరీ సంఘం(జేపీసీ) ప్రవేశపెట్టిన వక్ఫ్(సవరణ) బిల్లును కేంద్ర క్యాబినెట్ ఆమోదించింది.
- మైతీ తెగకు చెందిన అరంబై తెంగోల్ వర్గ సభ్యులు మణిపూర్ రాష్ట్ర గవర్నర్ అజయ్ కుమార్ భల్లాకు ఆయుధాలను సరెండర్ చేశారు.
- క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన రాజకీయ నాయకులపై జీవితకాల నిషేధం విధించే అంశం పై కేంద్రం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. వారిపై జీవితకాల నిషేధం అత్యంత కఠిన మనీ ఆరేళ్ల నిషేధంచాలని అఫిడవిట్‌లో కేంద్రం పేర్కొంది.
- నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణ భారత దేశానికి అన్యాయం జరుగుతుందని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ అన్నారు.
- రవాణా రంగంలో భారత్ సరికొత్త విప్లవాన్ని సాధించే దిశగా తొలి హైపర్‌లూప్ టెస్ట్ ట్రాక్‌ను సిద్ధం చేసుకున్నది. 422 మీటర్ల పొడవైన ఈ ట్రాక్‌ను రైల్వే శాఖ తోడ్పాటుతో మద్రాస్ ఐఐటీ అభివృద్ధి చేసింది. దీని ద్వారా 350 కిలోమీటర్ల ప్రయాణాన్ని 30 నిమిషాల్లోనే పూర్తి చేయవచ్చు.
- ఐదో రకం రవాణా వ్యవస్థగా హైపర్‌లూప్‌ను చెప్తున్నారు. వాక్యూమ్ ట్యూబుల్లో ఉండే ప్రత్యేక క్యాప్సూల్స్ ద్వారా రైళ్లు అత్యధిక వేగంతో ప్రయాణించేందుకు ఇది వీలు కల్పిస్తుంది. హైపర్‌లూప్‌లోని వాక్యూమ్ ట్యూబ్ లోపల విద్యుదయస్కాతపరంగా పైకిలేచే పాడ్ ఉంటుంది. తద్వారా ఫ్రిక్షన్, ఎయిర్ డ్రాగ్‌ను (రాపిడిని, గాలి లాగడాన్ని) నిర్మూలిస్తుంది. దీంతో పాడ్ గరిష్ఠంగా మాక్ 1.0 (గంటకు 761 మైళ్లు లేదా దాదాపు 1,225 కిలోమీటర్లు) వేగంతో ప్రయాణిస్తుంది. ఇది విమాన వేగం కంటే రెండు రెట్లు అధికం.
- కేంద్ర ప్రభుత్వం రాబోయే సీజన్లలో గోధుమ , వరి కొనుగోళ్లను గరిష్ఠంగా పెంచాలని రాష్ట్రాలను కోరింది.
- 6.2% GDP వృద్ధితో భారత్, FY-25 మూడో త్రైమాసికంలో ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతోంది.

---

# ఐఓబీలో అప్రెంటిస్ ఖాళీల భర్తీ

చెన్నైలోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ (IOB) సెంట్రల్ ఆఫీస్ దేశవ్యాప్తంగా ఐఓబీ శాఖల్లో అప్రెంటిస్ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 750 ఖాళీలను భర్తీ చేయనుంది. ఇందులో ఆంధ్రప్రదేశ్‌లో 25, తెలంగాణలో 31 ఖాళీలు ఉన్నాయి. అర్హులైన అభ్యర్థులు మార్చి 9వ తేదీలోగా ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి. అభ్యర్థులు పూర్తి వివరాలకు అధికారిక వెబ్‌సైట్ https://www.iob.in/Careers చూడొచ్చు.

మొత్తం అప్రెంటిస్ ఖాళీలు : 750

**అర్హతలు:** గుర్తింపు పొందిన యూనివర్సిటీ/ విద్యాసంస్థ నుంచి గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలి.

**వయోపరిమితి:** 01.03.2025 నాటికి 20 నుంచి 28 సంవత్సరాల మధ్య ఉండాలి.

**శిక్షణ వ్యవధి:** ఒక సంవత్సరం ఉంటుంది.

**స్టైపెండ్:** నెలకు మెట్రో ప్రాంతంలో అయితే రూ.15,000, అర్బన్ ప్రాంతంలో అయితే రూ.12,000, సెమీ-అర్బన్/ రూరల్ ప్రాంతంలో అయితే రూ.10,000 ఉంటుంది.

**ఎంపిక ప్రక్రియ:** ఆన్‌లైన్ టెస్ట్ (ఆబ్జెక్టివ్ టైప్), లోకల్ లాంగ్వేజ్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

**దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో అప్లయ్ చేసుకోవాల్సి ఉంటుంది.

**దరఖాస్తు ఫీజు:** జనరల్/ ఓబీసీ/ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.800. ఎస్సీ/ ఎస్టీ/ మహిళా అభ్యర్థులకు



రూ.600. దివ్యాంగులకు రూ.400.

**ముఖ్యమైన తేదీలు :**

ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభ తేది: మార్చి 1, 2025

ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: మార్చి 9, 2025

దరఖాస్తు ఫీజు చెల్లింపు తేదీలు: మార్చి 1 నుంచి 12 వరకు.

**ఆన్‌లైన్ పరీక్ష తేదీ:** మార్చి 16, 2025

**పరీక్ష విధానం :** ఈ పరీక్ష ఆన్‌లైన్ విధానంలో (ఆబ్జెక్టివ్ టైప్) ఉంటుంది. జనరల్/ ఫైనాన్షియల్ అవేర్‌నెస్ (25 ప్రశ్నలు- 25 మార్కులు), జనరల్ ఇంగ్లిష్ (25 ప్రశ్నలు- 25 మార్కులు), క్వాంటిటేటివ్ అండ్ రీజనింగ్ ఆప్టిట్యూడ్ (25 ప్రశ్నలు- 25 మార్కులు), కంప్యూటర్/ సబ్జెక్ట్ నాలెడ్జ్ (25 ప్రశ్నలు- 25 మార్కులు) ఉంటాయి. పరీక్ష మొత్తం వ్యవధి 90 నిమిషాలు ఉంటుంది.

## విద్య, ఉద్యోగ సమాచారం

### 14 వేల అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల నోటిఫికేషన్

మహిళా నిరుద్యోగుల కోసం తెలంగాణ సర్కార్ 14 వేల అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేయనుంది. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు ఈ 14 వేల అంగన్ వాడీ టీచర్లు, హెల్పర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు స్త్రీ శిశు సంక్షేమ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క తెలిపారు.

### IPPB ఎగ్జిక్యూటివ్ పోస్టులు

ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ (IPPB) లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ పోస్టుల రిక్రూట్‌మెంట్ కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించింది. ఈ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ 51 పోస్టులను భర్తీ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ https://www.ippbonline.com/ ద్వారా ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేయడానికి 2025 మార్చి 21 చివరి తేదీగా నిర్ణయించారు.

**ఎంపిక విధానం:**

గ్రాడ్యుయేషన్‌లో పొందిన మార్కుల శాతం ఆధారంగా మెరిట్ జాబితా ఎంపిక చేస్తారు. ఆపై ఇంటర్వ్యూ ఉంటుంది. అభ్యర్థులు దరఖాస్తు చేస్తున్న రాష్ట్రంలో నివాసం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఈ పోస్టులను ప్రారంభంలో ఒక ఏడాది కాంట్రాక్ట్ వ్యవధితో భర్తీ చేస్తారు. అనంతరం సంతృప్తికరమైన పనితీరుపై ఆధారపడి మరో ఏడాది పొడిగించే అవకాశం ఉంటుంది ఉంటుంది. గరిష్ట కాంట్రాక్ట్ వ్యవధి 3 సంవత్సరాలు.

**వేతనం**

ఈ పోస్టులకు ఎంపికైన వారికి నెలకు రూ. 30,000 వేతనం ఉంటుంది. ఈ పోస్టులకు దరఖాస్తు చేసు కోవాలనుకునే అభ్యర్థులు ఎస్సీ, ఎస్టీ, వికలాంగ కేట గిరీలకు చెందిన అభ్యర్థులు రూ.150 దరఖాస్తుఫీజు చెల్లించాల్సి ఉంటుంది. జనరల్ కేటగిరీకి చెందిన అభ్యర్థులు రూ.750 ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. అభ్యర్థులు పూర్తి వివరాలను అధికారిక నోటిఫికేషన్‌లో చూడొచ్చు.

**ముఖ్యమైన సమాచారం**

- మొత్తం ఎగ్జిక్యూటివ్ పోస్టులు: 51
- అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
- వయోపరిమితి: 2025 ఫిబ్రవరి 1వ తేదీ నాటికి 21 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.
- జీతం: నెలకు రూ.30,000 .
- దరఖాస్తు ప్రక్రియ: ఆన్‌లైన్ విధానంలో అప్లయ్ చేసుకోవాల్సి ఉంటుంది.
- ఎంపిక విధానం: ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.
- దరఖాస్తులకు చివరి తేదీ: మార్చి 21, 2025